




సైడు కాలువలు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 30వ డివిజన్ మల్లయ్య గుంట కేంద్రీయ విద్యాలయం, ప్రహరీ గోడకు ఆనుకుని ఉన్న కల్వర్టు బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టాలని, మల్లయ్యగుంట గిరిజన కాలనీలో సైడ్ కాలువలు నిర్మించాలంటూ స్థానిక సిపిఎం, ఐద్వా కమిటీల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పోరేషన్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సిపిఎం నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. సిపిఎం రూరల్ సెక్రటేరియట్ సభ్యులు కొండా ప్రసాద్, సిపిఎం శాఖ కార్యదర్శికండె కోటేశ్వరరావు సమస్యలను వివరించారు. మహిళా సంఘం నాయకురాలు రాజేశ్వరమ్మ ఇంద్రజ తిరుపతమ్మ కుమారి గంగమ్మ అంజమ్మ డివైఎఫ్ఐ కార్యకర్తలు నాగేంద్ర, వాక్మెన్, చందు, చరణ్ పాల్గొన్నారు.



కార్పొరేషన్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వైసిపి ప్రభుత్వ హయాంలో

సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం

5.40 కోట్లతో 'సోమశిల'కు తక్షణమే మరమ్మతులు - సిఎం నారా చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

'ఒకప్పుడు దేశానికే అన్నపూర్ణగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉంది. అలాంటి రాష్ట్రం గత ప్రభుత్వ తప్పుడు విధానాలు, నిర్లక్ష్య ధోరణి కారణంగా వ్యవసాయం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంది. రాష్ట్రంలో కరవు అనేది ఉండకూడదు. రైతులకు సాగు ఖర్చులు తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుతాం. రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి యేటా రూ.20 వేల సాయం అందిస్తాం. సోమశిల ప్రాజెక్టును సద్వినియోగం చేసుకునేలా బాధ్యత తీసుకుని పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం. నేను ఇక్కడికి రాకపోతే అధికారులు తూతూమంత్రంగా చర్యలు తీసుకుంటారన్న ఉద్దేశ్యంతో వచ్చి పరిశీలించి ప్రాజెక్టు భద్రతకు చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలిచ్చాను.' అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టును ఆయన సోమవారం పరిశీలించారు. మ్యాప్ పాయింటింగ్ ద్వారా ప్రాజెక్టు పరిస్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

'సోమశిల'కు మరమ్మతులు చేయిస్తాం

'దెబ్బతిన్న సోమశిల గేట్లు రిపేరు చేయించి, ఆప్రాన్ నిర్మిస్తాం. స్లూయిస్ లో కూడా గోడ నిర్మిస్తామని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. ప్రజావేదికలో పలువురు రైతులు తమ ప్రాంత సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సిఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రూ.5.40 కోట్లతో 'సోమశిల' గేట్లు మరమ్మతులు చేయిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల మరమ్మతులకు రూ.300 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. ఒక్క సోమశిలకే రూ.140 కోట్లు అవసరమవుతుందన్నారు. గేట్లు కూడా సరిగా పని చేయడం లేదన్నారు. ఆస్తిని నిర్మించడం ఎంత ముఖ్యమో దాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రాజెక్టు గేట్లకు గ్రీజు, మెయింటెనెన్స్, కాలువల్లో పూడికలు చాలా ముఖ్యమన్నారు. గత ఐదేళ్లుగా ప్రాజెక్టుల స్థితిగతులను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సోమశిల ప్రాజెక్టు చారిత్రాత్మకమైందన్నారు. 38 టిఎంసిల సామర్థ్యం ఉన్న ప్రాజెక్టును ఎన్‌టిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక 78 టిఎంసిలకు పెంచారంటే అది ఎన్‌టిఆర్ దూరదష్టి అని చెప్పారు. సోమశిల ద్వారా 5.84 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. 2018 ప్రాజెక్టుకు నీళ్లు అనుకున్న స్థాయిలో రాకపోవడంతో పంటలు దెబ్బతింటాయన్నఇ, శ్రీశైలం నుంచి 25 టిఎంసిలు తీసుకొచ్చి పంటలను కాపాడిమని గుర్తు చేశారు. రైతుల సమస్యలు అర్థం చేసుకునే పార్టీ టిడిపి అన్నారు. కండలేరులో కూడా 68 టిఎంసిలు నిల్వచేసుకొని 3 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే అవకాశం ఉందన్నారు. ఈ రెండు ప్రాజెక్టుల్లో నీరుంటే నెల్లూరు, కొంత తిరుపతి, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు నీళ్లివ్వొచ్చన్నారు. ఈ యేడాది ఎగువ ప్రాంతాల్లో వర్షాలు బాగా పడ్డాయన్నారు. మన రాష్ట్రంలోనూ బాగా కురిశాయన్నారు. కష్ణా నదిపై ఉన్న జలాశయాలన్నీ నీటితో కళ కళలాడుతున్నాయన్నారు. పెన్నాకు కూడా వరద పెరిగితే కండలేరు, సోమశిల నిండుతాయన్నారు. భూమినే జలాశయంగా చేయగలిగితే నీటి సమస్యే ఉండదు. అని సిఎం అన్నారు. సర్వే రాళ్లపై బొమ్మలకు, రిషికొండ ప్యాలెస్ కు పెట్టిన ఖర్చులో సగం పెట్టినా ప్రాజెక్టులు పూర్తయ్యేవని వ్యాఖ్యానించారు. 'రైతాంగం మొత్తానికి నీళ్లు ఇచ్చే మార్గం చూస్తున్నా. పట్టిసీమను కూడా నాడు వ్యతిరేకించారని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. అయినా నిర్మించి 100 టీఎంసీలు శ్రీశైలంలో నిల్వ చేశామన్నారు.



సోమశిల ప్రాజెక్టును పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

తప్పు చేసినవారిని వదిలేది లేదు..

'నేను సీఎంగా బాధ్యతలు చేపట్టగానే 5 హామీల అమలుపై సంతకాలు పెట్టాను. చదువుకున్న యువతకు ఉద్యోగాలివ్వాలనే ఉద్దేశ్యంతో మెగా డీఎస్సీలో భాగంగా 16,347 ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్నామని చంద్రబాబు తెలిపారు. రెండో సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపై చేశానని తెలిపారు. మీ భూములకు కూడా టెండర్ పెట్టడానికి గత పాలకులు ఈ చట్టాన్ని తెచ్చారని తెలిపారు. మదనపల్లిలో ఫైళ్లు తగలబెట్టారన్నారు. కరుడుగట్టిన నేరస్తులు రాజకీయ ముసుగులో తప్పులు చేసి మాట్లాడుతున్నారు. గుడ్డ కాల్చి ముఖాన వేసి తుడుచుకోమని చెప్తున్నారు.. వివేకాను చంపి నారాసుర రక్త చరిత్ర అని మళ్లీ నాపైనే కథనాలు రాశారు. అందుకే మదనపల్లిలో ఫైల్స్ దగ్ధంపై డిజిపి, ఇంటెలిజెన్స్ అధికారులను పంపి అక్కడికి విచారణకు ఆదేశించాను. అసైన్డ్ భూములను 22ఏ నుండి ఫ్రీ హెూల్డ్ చేసి భూములు దోచేశారు.తమ ప్రభుత్వంలో రాజకీయ కక్షలు ఉండవు...కానీ తప్పులు చేసిన వారు ఎక్కడ దాక్కున్నా వదలం అని చంద్రబాబు తెలిపారు. త్వరలో ఇసుక ర్యాంపులను పరిశీలిస్తానని తెలిపారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు కలిసి కట్టుగా ప్రజలకు సేవలందించాల న్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, జిల్లాలోని శాసనసభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



రైతులు చెబుతున్న సమస్యలు వింటున్న సిఎం చంద్రబాబునాయుడు



చంద్రబాబును కలిసిన 'ఇంటూరి'

ప్రజాశక్తి - కందుకూరు

ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిశారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమశిల ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన ఆయన మర్యాదపూర్వకంగా సిఎంను కలిసి పుష్పగుచ్చం అందజేశారు. నియోజకవర్గ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

నెల్లూరు : కోవూరు నియోజకవర్గ సమగ్రాభివద్ధికు సంబంధించి నిధులు కేటాయించి సహకరించాలని ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మెమరాండం సమర్పించారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమశిల ప్రాంతానికి విచ్చేసిన సీఎంను కలిసి తన నియోజకవర్గ పరిధిలో గత కొన్నేళ్లుగా మరమత్తులకు నోచుకోని మలిదేవి కెనాల్, సదరన్ చానల్, పైడేరు ఎస్కేప్ చానల్ తదితర సాగునీటి కాలువల దుస్థితిని వివరించారు.

హామీల అమలుకు జిఒ విడుదల చేయాలి

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు

అంగన్‌వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం 42 రోజుల సమ్మె చేసిన సమయంలో మినిట్స్ లో పొందుపరిచిన హామీలను వెంటనే అమలు చేస్తూ జీవోలను విడుదల చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ ,అధ్యక్షురాలు బేబీ రాణి డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో అంగన్‌వాడీ వర్కర్స్అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి బేబీ రాణి అధ్యక్షత వహించారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్ప్‌ర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రీస్కూల్ బలోపేతానికి, అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇతర పనులను నిర్వహణకు కేటాయించకుండా కేవలం అంగన్‌వాడీ సెంటర్ విధులను సక్రమంగా సకాలంలో పూర్తి చేసేందుకు అవకాశం కల్పిస్తే పిల్లల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాలు నిండిన అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల నుంచి సర్టిఫికేట్ పొందిన పిల్లలకు పాఠశాలలో చేర్పించుకొనే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, వాటిని విధిగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీలో పనిచేస్తున్న మినీ వర్కర్లకు సైతం సహాయకులను , హెల్పర్లను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు రెహనా బేగం, వై సుజాతమ్మ, కష్ణవేణి, చంద్రావతి, శ్రీదేవి, రమాదేవి, రాజేశ్వరి, లక్ష్మీదేవి, కే బేబీ, రాణి అనసూయ, నూక రత్నం, మల్లీశ్వరి, కామాక్షమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కె సుబ్బరావమ్మ

అత్యాచారం కేసులో నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలంటూ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులుతో జస్టిస్-ఫర్-మౌమిత అంటూ నినాదంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. సోమవారం చెపట్టిన ర్యాలీలో భాగంగా విద్యార్థి యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా కూడా మహిళలకు భద్రత లేకుండా పోతుందనాను. వైద్యుల రక్షణకు చట్టం తేవాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు కార్యదర్శులు వెన్ను.నరేంద్ర ,మెండా.శ్రీహర్ష, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ .మస్తాన్ షరీఫ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ,రమణ ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్,డివైఎఫ్ఐ నాయకులు డి.చరణ్, జీవన్, విష్ణు, పవన్, యశ్వంత్,ప్రశాంత్ బాలాజీ,ఉమేష్,జగదీష్, సురేంద్ర,అబ్దుల్, చైతన్య,సాయి, నరసింహ,అల్తాఫ్, జహనౌ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



ప్రజాశక్తి-కందుకూరు : పట్టణం పామూరు రోడ్డులోని బిఅర్ అక్స్‌ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్లో రాఖీ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున ఈ రక్షాబంధన్ వేడుక జరుపుకుంటారని..ఈ రాఖీ పండుగ సోదరి, సోదరుల ప్రేమకు ప్రతీక అని తెలిపారు. విద్యాసంస్థల కరస్పాం డెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కర రావు,బి. నరేంద్ర బాబు, పాఠశాల డీన్ రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లికార్జున, నజీర్,సునీత ఉన్నారు.

నాగార్జున పబ్లిక్ స్కూల్లో..

కందుకూరు ఓవిరోడ్డులోని నాగార్జున పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో అన్నా, చెల్లెళ్ల ఆత్మీయ బంధానికి ప్రతీక అయిన రక్షాబంధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. విద్యార్థినిలు తమ తమ క్లాస్ విద్యార్థులకు రక్షాబంధన్ కట్టి మిఠాయిలు తినిపించినారు. పాఠశాల డైరెక్టర్ శాలినిరెడ్డి ఉపాధ్యాయ సోదరులకు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. నాగార్జున పబ్లిక్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్,అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి -గుడ్లూరు : అక్రమంగా తరలిస్తున్న 70 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు గుడ్లూరు పోలీసులు సోమవారం వెల్లడించారు. మండలంలోని తెట్టు దగ్గర నుంచి ద్విచక్ర వాహనంపై గుడ్లూరు వస్తుండగా పొట్లూరు సమీపంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనంపై ఉన్న బ్యాగులు తనిఖీ చేయగా అందులో 70 బ్రాందీ సీసాలు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ద్విచక్ర వాహనంతోపాటు ఆ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

'వక్ఫ్' చట్ట సవరణ నిలిపివేయాలి : ఆవాజ్



నెల్లూరులో వినతిపత్రం అందజేస్తున్న ఆవాజ్ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టానికి సరవణలు చేయాల్సిన అవసరం లేదని, ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు చేస్తే సరి పోతుందని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ అన్నారు. ఆవాజ్ జిల్లా కమిటీ పిలుపు లో భాగంగా సోమవారం బుచ్చిరెడ్డిపాలెం మండలం తహశీల్దారు అంబటి వెంకటేశ్వర్లు కి వినతిపత్రం అందజేశారు. ఆవాజ్ కమిటీ నాయకులు తహశీల్దారు కి చట్టసవరణలను గురించి వివరించారు. అలాగే మండలంలోని వక్ఫ్ భూములకు రక్షణ కంచె ఏర్పాటు చేసి వాటికి సూచిక బోర్డులు పెట్టాలని కోరారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ వక్ఫ్ చట్టాల పేరుతో బిజెపి ఎన్నికల రాజకీయం చేస్తుందని విమర్శించారు.ఈ చట్ట సవరణ వల్ల ఎటువంటి ఉపయోగం లేదనానరు. ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు పరచాలన్నారు. ఆవాజ్ మండల కార్యదర్శి షేక్ మునీర్, మండల ఉపాధ్యక్షులు జానీ బాషా, బాబు, షేక్ మాబాషా, అల్లాబక్షు, మాబాషా, సందాని, సుల్తాన్, షేక్ ఖుదాన్ సా, మీరా మొహిద్దీన్ పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : వక్ఫ్ చట్ట సవరణ ప్రక్రియను ఆపాలని తోటపలి గూడూ రు మండల అవాజ్ కన్వీనర్ షేక్. మస్తాన్ డిమాండ్ చేశారు. అవాజ్ జిల్లా కమిటీ పిలుపు మేరకు సోమవారం ఆయన తాసిల్దార్ పద్మజను కలిసి వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ వక్ఫ్ చ ట్టాల పేరుతో బిజెపి ఎన్నికల రాజకీయం చేస్తోందని వి మర్శించారు. కట్టుకునే బట్ట, తినే తిండిపై బీజేపీ దాడులు చేసిందని, అంతేకాకుండా స్కాలర్షిప్‌లు కూడా తీసే సిందని, ప్రస్తుతం వ క్ఫ్ భూములు పై ఆంక్షలు తీసుకు నివచ్చిందని మస్తాన్ ధ్వజమెత్తారు. ఈ చట్ట సవరణ వల్ల ఎటువంటి ఉపయోగం లేదని ఉన్న చట్టాలను ప టిష్టంగా అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. వక్ఫ్ చట్ట సవ రణలు రద్దు కోసం జిల్లా వ్యాప్తంగా కార్య క్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అందుకో సం ప్రజాప్రతి నిధులను కూడా కలిసి సమస్యను వివరి స్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో ముస్లిం మైనార్టీలు, మ సీదు కమిటీలు, మకాన్ కమిటీలు అందరూ త ప్పకుం డా పాల్గొనాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ మండల నాయకులు రషీద్, మహ బూబ్ బాష ఉన్నారు.



టిపి గూడూరులో..

'రామాయపట్నం' వద్ద చమురు శుద్ధి కర్మాగారం

పెట్రోలియం కార్పొరేషన్‌కు ప్రతిపాదనలు పంపిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రజాశక్తి-కందుకూరు : ప్రతిపాదిత పెట్రోలియం కార్పొరేషన్ చమురు శుద్ధి కర్మాగారం రామాయపట్నం ఓడరేవు పరిధిలో ఏర్పాటు అయ్యే అవకాశముంది. మన రాష్ట్రంలో రూ. 50వేల కోట్ల వ్యయంతో చమురు శుద్ధి కర్మాగారం పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ కర్మాగారాన్ని రామాయపట్నంలో గానీ, కష్ణ జిల్లాలోని మచిలీపట్నంలో గానీ, శ్రీకాకుళం జిల్లాలోని సంతబొమ్మాళి మండలంలోని మూలపేట వద్ద గానీ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను భారత్ పెట్రోలియం కార్పొరేషన్ కూడా పంపింది. చమురు శుద్ధి కర్మాగారానికి సమీపంలో ఓడరేవు అవసరం. చమురు శుద్ధి కర్మాగారానికి అవసరమైన ముడిచమురు అత్యధిక భాగం విదేశాల నుంచి దిగుమతి కావాల్సి ఉంది. అందువల్లనే భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఓడరేవు సమీపంలో తన కర్మకారాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తుంది. ఈ కర్మాగారం తొలి దశ సామర్థ్యం సంవత్సరానికి 9 నుంచి 12 మిలియన్ల టన్నులు. కర్మాగారం తొలిదశ నిర్మాణానికి 800 నుంచి 1000 ఎకరాల భూమి అవసరం. కర్మాగారం మరింత విస్తరించడానికి సుమారు 5 వేల ఎకరాల భూమి అవసరం అవుతుంది. రామాయపట్నం ఓడరేవు చుట్టూ ఐదు వేల ఎకరాల భూమి సేకరించే పనిలో రాష్ట్ర మారి టైం బోర్డు పనిప్రారంభించింది. ఓడరేవు పక్కనే ఉన్న చేవూరు ,రావూరు గ్రామాల్లో ఇప్పటికే కొంత భూమిని మారీ టైం బోర్డు సేకరించింది. ఇందుకోసం కావలి పట్టణంలో ప్రభుత్వం భూ సేకరణ ప్రత్యేక కలెక్టర్ కార్యాలయాన్నిఏర్పాటు చేసింది. రామాయపట్నంలో గానీ మచిలీపట్నంలో గానీ, మూలాపేటలో గానీ చమురు శుద్ధి కర్మాగారానికి అవసరమైన భూమిని ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అయితే భూమిని ఉచితంగా ఇవ్వాలా.. నామమాత్రపు ధరకు ఇవ్వాలా అనే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ఇంకా తీసుకోలేదు. ఈ మూడు చోట్లలో ఎక్కడ కర్మాగారం ఏర్పాటు చేయాలనేదానిపై తుది నిర్ణయం తీసుకున్నాక భూమిని ఎలా ఇవ్వాలని విషయమై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎక్కడ కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలనే విషయం తేల్చుకోవడానికి భారత్ పెట్రోలియం కార్పొరేషన్ వివిధ సర్వేలు చేపట్టాల్సి ఉంది. సమగ్ర అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని, ఈనెల రెండో వారంలో తనను కలిసిన భారత్ పెట్రో కార్పొరేషన్ అధికారులు బృందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. రామాయపట్నం, మచిలీపట్నం, మూలాపేటలోనూ ఓడరేవుల నిర్మాణాలు సాగుతున్నాయి. పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌తో కూడిన కర్మాగారం రామాయపట్నానికి వస్తే నెల్లూరు జిల్లాలోని కందుకూరు, కావలి ప్రాంతాల్లో అభివద్ధి పరుగులు తీసే అవకాశం ఉంది. అనుబంధ పరిశ్రమలు మరిన్ని వచ్చే అవకాశం ఉంది. కర్మాగారాన్ని రామాయపట్నకు తేవడానికి కందుకూరు- కావలి నియోజకవర్గాల శాసనసభ్యులు తీవ్ర ప్రయత్నాలు చేయాల్సిన అవసరముంది. చూడాలి. ఏమి జరుగుతుందో మరి..!



రామాయపట్నం పోర్టు

సమాచార హక్కు చట్టాన్ని అపహాస్యం చేయొద్దు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రతిష్టాత్మకమైన సమాచార హక్కు చట్టాన్ని అపహాస్యం చేసేవిధంగా మాట్లాడటం తగదని పలువురు మేధావులు పేర్కొంటున్నారు. ప్రజలు తమకు కావాల్సిన మాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం సమాచార హక్కుట చట్టాన్ని (ఆర్.టీ.యాక్ట్) 12 అక్టోబర్ 2005 నుంచి అమలులోకి తెచ్చిన విషయం తెలిసిందే. అయితే ప్రతిష్టాత్మకమైన ఆర్‌టిఎ ఇచ్చిన సమాచారాన్నే తప్పుడు సమాచారంగా కొట్టిపడేస్తున్న ఓ ప్రాజెక్ట్ నిర్వా హకుని ఉదంతమిది.

వివరాల మేరకు విజయవాడ రైల్వే శాఖలో టెక్నీషియన్‌గా పని చేస్తున్న యరగర్ల వాసు నెల్లూరు రూరల్ మండలం గుడిపాల్లిపాడులో భవన నిర్మాణం కోసం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ కోసం తోటపల్లిగూడూరు మండలం నరుకూ రు గ్రామానికి చెందిన నుడా లైసెన్స్ కెకెఆర్ ప్రాజెక్టు ని ర్వాహకుడు పాకం కిరణ్ కుమార్‌కు దరఖాస్తు పెట్టుకున్నారు. ఆ మేరకు దరఖాస్తుదారుడు యరగర్ల వాసు ప్లాన్ అప్రూవల్ కోసం కెకెఆర్ ప్రాజెక్టు నిర్వాహకుడు కిర ణ్ కుమార్ కు రూ. 1.83 లక్షలు చెల్లించారు. అయితే డబ్బులు చెల్లించి ఏడాది కాలం దాటినప్పటికి ప్లాన్ అప్రూవల్ కాలే దు. దాంతో బాధితుడు యరగర్ల వాసు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను సంప్రదించి ఆర్టీయాక్ట్ కింద ప్లాన్ అప్రూవల్ ఆలస్యంపై సమాచా రం కోరారు. ప్లాన్ అప్రూవల్ కోసం యరగర్ల వా సు ఇచ్చిన రూ. 1.83 లక్షలలో కెకెఆర్ ప్రాజెక్టు యజ మాని కిరణ్ కుమార్ కేవలం రూ. 54, 484లు మాత్రమే చెల్లించినట్లు మున్సిపల్ శాఖ అధికారులు సమాచార హక్కు చట్టం ద్వారా యరగర్ల వాసుకు సమాచారం ఇచ్చారు. అయితే సాక్షాత్తు సమాచార హక్కు చట్టం ఇచ్చిన సమాచారం తప్పుడు సమాచారమంటూ కేకేఆర్ ప్రాజెక్టు ని ర్వాహకులు కిరణ్ కుమార్ ప్రకటించడంపై బాధితుడు యరగర్ల వాసు విస్తుపోయారు.

భారత ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స మాచార హక్కు చట్టాన్ని అపహాస్యం చేస్తున్న కేకేఆర్ ప్రాజెక్టు నిర్వాహకులు పాకం కిరణ్ కుమార్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని బాధితుడు యరగర్ల వాసు విజ్ఞప్తి చేస్తున్నారు.



Nellore Municipal Corporation
TOWN PLANNING SECTION
PAYMENT RECEIPT

Receipt No. : RC/5307/2022 — Receipt Date : 10 June, 2022
Demand Note No : 1031/CH/4436/2022 — BA No : 1031/0479/B/NMC/GDPLPD/2022

Applicant Name	: YARAGARLA VASU s/o Late SUDHARSHAN RAO
Communication Address	: Plot No-1,Gudipallipadu, Gudipallipadu road, nellore, SPSR Nellore
Amount (INR)	: 88,169.00
Amount (In Words)	: Rupees Eighty Eight Thousand One Hundred Sixty Nine Only
Transaction Type	: Net Banking / Credit Card / Debit Card
Payment Made At	: Online
Payment Details	
Transaction ID	: 60043251402022 — Date : 10 June, 2022
Payment Gateway	: CFMS

I am Sorry !!!!!

ఆర్‌టిఎ ద్వారా పొందిన చలానా



ట్రాన్స్‌ఫారంను పరిశీలిస్తున్న విద్యుత్ శాఖ అధికారి నాగూర్‌వల్లి

లోఓల్టేజీ సమస్యను పరిష్కరిస్తాం..

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలో పరిధిలో ఉన్న లోఓల్టేజీ సమస్యను త్వరలోనే పరిష్కారం అయ్యేలా చూస్తామని మండల విద్యుత్ శాఖ అధికారి నాగూర్‌వల్లి పేర్కొన్నారు. విశ్వనాథరావుపేటకు చెందిన సాయి లో ఓల్టేజీ ఇబ్బంది ఫిర్యాదుతో విద్యుత్ శాఖ అధికారి నాగూర్‌వల్లి సోమవారం విశ్వనాథరావుపేట పంచాయతీ చెవికల వారి అమర్చిన విద్యుత్ ట్రాన్స్‌ఫారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వనాథరావుపేటలో విద్యుత్ ట్రాన్స్‌ఫారంలో ఓల్టేజ్ కారణంగా గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్న ఫిర్యాదులు రావడంతో విద్యుత్ ట్రాన్స్‌ఫారం పరిశీలించామని, విద్యుత్ ఉపకరణాలు, ఎసిలు ఎక్కువ అవ్వడంతో ట్రాన్స్‌ఫారం లోడు చాలునందున కొత్త ట్రాన్స్‌ఫారంను ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించామని, ఒక నెలలో కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేస్తామన్నారు. ఆయనతో లైన్‌మెన్ రమేష్ బాబు, ఏలియా విద్యుత్ సిబ్బంది ఉన్నారు.



మండలస్థాయి అధికారులతో డిప్యూటీసిఎం కాన్ఫరెన్స్

ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ రాష్ట్ర రాజధాని నుండి సోమవారం మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులు హాజరయ్యారు. 23వ తేదీన ప్రత్యేక గ్రామసభలలో భాగంగా ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి విధి విధానాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



సిఎంకు స్వాగతం పలికిన చెంచలబాబు

ప్రజాశక్తి-ఉదయగిరి

సోమశిల హెలీప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ జెడ్‌పి మాజీ చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ స్వాగతం పలికారు. సోమవారం సోమశిల ప్రాజెక్టు సందర్శనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును హెలీప్యాడ్ వద్ద కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ప్రాజెక్టును సందర్శించి నియోజక వర్గ రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ఉదయగిరి దుర్గం పర్యాటక కేంద్రం చెంచురామయ్య గండిపాలెం జలాశయం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి ని గుర్తు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామిపాలెం గ్రామంలో ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో శ్రావణ పౌర్ణమి శ్రావణ నక్షత్రం రాఖీ పండుగ సందర్భంగా గురుస్వామి లేళ్లపల్లి కిషోర్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం వీరవెంకట సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ప్రత్యేక పూజా కార్యక్రమాలను వేద పండితులు వేదగిరి నరసింహ చార్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి లేళ్లపల్లి కిషోర్ మాట్లాడుతూ శ్రావణ పౌర్ణమి, రాఖీ పండుగ సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని, ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న భక్తులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, చిన్నలు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రయివేటు ఫైనాన్స్ ఆగడాలను అరికట్టాలి

ప్రజాశక్తి-కావలి

ప్రయివేటు ఫైనాన్స్ వారి ఆగడాలను అరికట్టాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం కావలి ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, ఆర్‌డిఒ శీనానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ప్రయివేటు ఫైనాన్స్ వారు, తండల వ్యాపారస్తులు, ప్రయివేటు బ్యాంకులు గ్రామీణ ప్రాంతాల వారికి వివిధ వస్తువుల పేరిట అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి, పీడిస్తున్నారని ప్రయివేటు ఫైనాన్స్ ఆగడాలు ఎక్కువయ్యాయని తెలిపారు. గ్రామాలలో తండలకు రూ.20వేలు డబ్బులు ఇచ్చి, వారి నుండి రూ.35వేల వరకు డబ్బు గుంజుతున్నారని తెలిపారు. వారంవారం కట్టకపోతే వారి ఇళ్లపై దౌర్జన్యం చేయడం ఇంటిలోని సామానులు బయటవేయడం చేస్తున్నారని తెలిపారు. ఫైనాన్స్ వారు తూర్పుగోదావరి, రాజమండ్రి, కృష్ణ జిల్లాల



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వారికి సంబంధించిన టిడిపి నాయకుల పేర్లను తెలియజేస్తున్నట్లు చెప్పారు. తమను లోపల వేయిస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఇప్పుడు పనులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఫోన్ ద్వారా చిత్రహింసలు పెడుతున్నారని తెలిపారు. అధికార పార్టీ ఎంఎల్‌ఎల పేర్లు చెబుతున్నారని తెలియజేశారు. అలాగే కావలిలో ఉన్న ప్రయివేటు బ్యాంకులు చిన్న చిన్న టివిలు, ఫ్రిజ్‌లు ఇచ్చి ఒక నెల కట్టకపోతే ఇంటికి గ్రామాలలో కాగితాన్ని తగిలిస్తున్నారని తెలిపారు. 150సార్లు ఫోన్‌చేసి వేధిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో ప్రయివేటు బ్యాంక్ వారు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్‌లలో రుణాలు ఇవ్వక పోవడం వల్ల ఈ పరిస్థితులు ఏర్పడి ఉన్నాయని తెలిపారు. ప్రతి కుటుంబం అప్పుల పాలైందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు చూసీ చూడనట్లు ఉంటు న్నారని, ప్రయివేటు వారి వల్ల ఆత్మహత్యలకు ప్రజలు పాల్పడుతున్నారని తెలిపారు. కొందరు యాప్‌ల ద్వారా డబ్బులు తీసుకోవ డం వల్ల వారికి అసభ్యకరమైన చిత్రాలను ఫోన్‌లకు పంపిస్తూ కుటుంబా లను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఇటువంటి వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసు లకు తెలియజేసి వారిపై చర్యలు తీసుకుం టామని, విఆర్‌ఒలకు తెలియజేసి గ్రామీణ ప్రాంతాలలో కూడా చర్యలు తీసుకుంటా మని ఆర్‌డిఒ తెలియజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కోవూరు బాబు, జరుగుమల్లి విజయరత్నం, శ్రీనివాసులు, వెంకటస్వామి, లక్ష్మి నర్సు, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన రీఛార్జ్ ధరలు తగ్గించాలి


ప్రజాశక్తి-కావలి

బి.ఎస్.ఎన్.ఎల్. తప్ప, మిగిలిన అన్ని మొబైల్ కంపెనీ లన్ని రీఛార్జ్ ధరలను రెండింతలు పెంచాయని, పెంచిన ధరలను తక్షణం తగ్గించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక శివరామ సుబ్బయ్య భవన్ (సిపిఎం కార్యాలయం)లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు గత 2సంవత్సరాల నుండి అనేకమార్లు ధరలు పెంచారన్నారు. గతంలో జియో ఒక సంవత్సరం రీఛార్జ్ రూ.2వేలు ఉండగా, ఇప్పుడు రూ.3,600లకు పెంచిందని తెలిపారు. ఎయిర్‌టెల్‌లో 84 రోజుల రీఛార్జి రూ.520 ఉండేదని, ఇప్పుడు రూ.860లకు పెరిగిందన్నారు. ఇందువల్ల స్మార్ట్‌ఫోన్ వినియోగదారులపై విపరీతమైన భారం పడుతుందన్నారు. ఒక వైపు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి, కొని, తిన లేని సామాన్యులు మరొక పక్క, సమాచార అవసరాల కోసం వాడుతున్న ఫోన్ల రీఛార్జి ధరలు కూడా పెంచడం అన్యాయమన్నారు.



మాట్లాడుతున్న తాళ్లూరు మాల్యాద్రి

ప్రభుత్వ ఆధీనంలో ఉన్న శాటిలైట్ నుండి తమ కేబుల్ నెట్‌వర్క్‌ను ఉపయోగించుకుంటూ, వినియోగదారులపై రీఛార్జీల భారం మోపడం దుర్మార్గమన్నారు. ధరలు పెంచిన ఈ జియో, ఎయిర్టెల్ కంపెనీల మీద కేంద్ర మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకుని రీఛార్జి ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మొబైల్ కంపెనీలు పెంచిన రీఛార్జీ ధరలను తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం కావలి మండల కార్యదర్శి ఎం.రాధాకృష్ణ పాల్గొన్నారు.



రూ.40 వేలు నగదు వితరణ చేస్తున్న కంచి పరమేశ్వర్‌రెడ్డి

రూ.40 వేలు నగదు వితరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మృతి చెందిన నలుగురు కుటుంబ సభ్యులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10వేల వంతున మొత్తం రూ.40వేల నగదును దాతృత్వం చేశారు. గత కొన్ని నెలలుగా పట్టణంలో మృతి చెందిన ప్రజలకు, వారి ఖర్మకాండల ప్రక్రియ కోసం నిత్యాన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు చేస్తున్న రూ.10 వేలు ఆర్థికసాయం కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలో నిర్విరామంగా కొనసాగుతుంది. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు రూ.10వేలు దాతృత్వం చేసిన నిత్య అన్నదాత కంచిపరమేశ్వర్ రెడ్డికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు విరాళం

ప్రజాశక్తి-అనంతసాగరం



మండలంలోని సోమశిల ప్రాజెక్టు జలాశయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శిం చారు. అనంతరం రామాలయం ప్రాంగణంలో ప్రజావేదిక నిర్వహిం చారు. ఈ సందర్భంగా సోమశిల గ్రామానికి చెందిన బల్లి చంద్రశేఖర్ కుమార్తె బల్లి శ్రీరమ్య అన్న క్యాంటీన్‌కు రూ.20వేల విరాళంను సిఎంకు అందజేశారు. ఈ సందర్భంగా బల్లి శ్రీరమ్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు.

వక్ఫ్ చట్ట సవరణలు ఆపాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

పార్లమెంటులో వక్ఫ్ చట్ట సవరణలు అవసరం లేనివని, ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆవాజ్ మండల కమిటీ, సిపిఎం, సిఐటియు నాయకులు కోరారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా సోమవారం డిప్యూటీ తహశీల్దార్ జహీర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ వక్ఫ్ చట్టాల పేరుతో బిజెపి ఎన్నికల రాజకీయం చేస్తోందన్నారు. కట్టుకునే గుడ్డ, తినే తిండి దాడులు చేసిందని, స్కాలర్‌షిప్‌లు తీసేసిందని, ఇప్పుడు వక్ఫ్ భూములపై ఆంక్షలు తీసుకుని వచ్చిందన్నారు. ఈ చట్ట సవరణ వల్ల ఎటువంటి ఉపయోగం లేదని ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు పరచాలని రాబోయే రోజుల్లో ఒక చట్ట సవరణలు రద్దు కోసం జిల్లా వ్యాప్తంగా కూడా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రజా



డిటికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రతినిధులను కూడా కలిసి సమస్యను వివరిస్తామ న్నారు. రాబోయే రోజు జరిగే కార్యక్రమాల్లో ముస్లిం మైనార్టీలు, మసీదు కమిటీలు, మకాన్ కమిటీలు అందరూ కూడా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆవాజ్ మండల నాయకులు నాయబ్, సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్, సిఐటియు మండల అధ్యక్షులు గడ్డం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వీల్‌చైర్ అందజేత

ప్రజాశక్తి -వరికుంటపాడు

90శాతం శారీరకవైకల్యంతో బాధపడుతున్న పెద్దిరెడ్డిపల్లికి చెందిన జంపాల విశ్వతేజకు ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ సంస్థ తరపున వీల్‌చైర్‌ను సోమవారం అందజేశారు. విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ వయసుతోపాటు బరువు పెరుగుతున్నందున పాఠశాలకు తీసుకెళ్లడం తమకు భారంగా మారిందని మండలంలో పనిచేస్తున్న ఐఆర్‌పిలు, ప్రత్యేక ఉపాధ్యాయుడు మండల విద్యాశాఖ అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. వరికుంటపాడు మండల విద్యాశాఖ అధికారుల కృషితో ప్రత్యేక ఉపాధ్యాయుడు పి.మనోహర్ ఐఆర్‌పిలు కుమార్, అన్వేష్ సమస్త ద్వారా వీల్‌చైర్



వీల్‌చైర్‌ను అందజేస్తున్న దృశ్యం

అందచేయడానికి కృషి చేశారు. మండల విద్యాశాఖ అధికారులకు, ఐఆర్‌పిలకి, ప్రత్యేక ఉపాధ్యాయుడికి వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వీల్‌చైర్‌ను మండల విద్యాశాఖ అధికారులు షావుద్దీన్, చీదర్ల రమణయ్య అందజేశారు. వరి కుంటపాడు మండలంలో ఎటువంటి వైకల్యం కలి గిన విద్యార్థులు ఉన్నను తమ దృష్టికి తీసుకు రావా లని ఎంఇఒలు తెలియజేశారు.



ఆహారం అందజేస్తున్న దృశ్యం

పలుచోట్ల 'శుభ్ దిన్ భోజన్'

ప్రజాశక్తి-ఉదయగిరి

పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ బాలికల పాఠశాల దళితవాడ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం పథకంలో భాగంగా సోమవారం శుభ్ దిన్ భోజన్ కార్యక్రమం నిర్వహించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలోని టెక్నీషియన్ ఖాదర్ నవాజ్ తన కుమారుడు సోహన్ అమీన్ పుట్టినరోజు ప్రధానోపాధ్యాయులు షబ్బీర్ మనవరాలు మనహా తబస్సుమ్ పుట్టినరోజు సందర్భంగా వారి చేతుల మీదగా విద్యార్థులకు చాక్లెట్లు, స్వీట్లు, అరటి పండ్లను అందజేశారు. విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షబ్బీర్, షేక్ మొహమ్మద్, కరీం, రామకృష్ణ, కలీమ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-కావలి

కలకత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్ మౌమిత సామూహిక హత్యాచార సంఘటనకు నిరసనగా ఆదివారం రాత్రి కావలి పట్టణంలో టీం సేవియర్స్ ఆధ్వర్యంలో స్థానిక రెడ్‌క్రాస్ ఆవరణంలో 'జస్టిస్ ఫర్ మౌమిత' అని దీపాలు వెలిగించి కొవ్వొత్తుల ప్రదర్శనతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సభ్యులు కనుమర్లపూడి భార్గవ్ మాట్లాడుతూ వైద్యురాలిపై హత్యాచారం జరగడం చాలా బాధాకరమన్నారు. మౌమీతను అతి కిరాతకంగా రేప్ చేసి చంపిన దుర్మార్గులకు వెంటనే శిక్ష పడాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మౌమీత తల్లిదండ్రులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు కె.పద్మజ, డాక్టర్ "నళిని పద్మ, అభయం నిర్వాహకులు ఇలీంద్ర వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సోమవారం కాంప్లెక్స్‌కు సంబంధించిన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వి.బాలకేశవులు మాట్లా డుతూ 2024 - 25 విద్యాసంవత్సరం సంబంధించి తొలి కాంప్లెక్స్ సమావేశం నిర్వహించామన్నారు. ఉపాధ్యాయుల్లో ఉండే నైపుణ్యాలను మెరుగు పరుచుకునే విధంగా ఈ సమావేశంలో నిర్వహించామన్నారు. అదేవిధంగా విద్యాప్రవేశాలు మంచి ఫలితాలు అందించాలని సంతోషం వ్యక్తం చేశారు.

గ్రంథాలయానికి స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రభుత్వ గ్రంథాలయ శాఖకు సొంత స్థలం భవనం లేకపోవడం బాధాకరమని బిసి ఐక్యత భవన అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్ సోమవారం పేర్కొన్నారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ప్రభుత్వం గ్రీవెన్స్ డే సందర్భంగా రెవెన్యూ డివిజన్ అధికారి శీనానాయక్‌కు బిసి ఐక్యత భవన్ ఆధ్వర్యంలో బిసి నాయకులు కావలి గ్రంథాలయ శాఖకు శాశ్వత స్థలం భవన నిర్మాణానికి కృషి చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బిసి ఐక్యత భవన్ అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్ మాట్లాడుతూ కావలి పట్టణంలో ప్రభుత్వ శాఖ గ్రంథాలయం అద్దె భవనంలో ఉండటం వల్ల తరచూ మారడం వల్ల గ్రంథాలయం పాఠకులు అసౌకర్యానికి, ఇబ్బందులకు గురవుతున్నారని పోటీ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులకు సంబంధించిన మెటీరియల్ కనిపించపోవడం వల్ల అభ్యర్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం స్థలం మంజూరు చేస్తే కలకత్తాకు చెందిన రాజారామ్మోహన్ రావు ఫౌండేషన్ సొంత నిధులతో భవనం నిర్మించడానికి ముందుకొచ్చారని తెలిపారు. మున్సిపాలిటీ వసూలు చేస్తున్న ఇంటి పన్నుల్లో 8శాతం గ్రంథాలయం అభివృద్ధికి వసూలు చేస్తున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు కావలి పట్టణంలో ప్రభుత్వ గ్రంథాలయానికి సొంత స్థలంలో భవన నిర్మాణానికి కొత్తగా



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వచ్చిన ప్రభుత్వం అయినా కృషి చేసి పాఠకుల సామాజిక విజ్ఞానాన్ని అందిచేయాలని కోరారు. ప్రముఖ సామాజికవేత్త ఎం.మాలకొండా రెడ్డి మాట్లాడుతూ ఆర్‌డిఒ సానుకూలంగా స్పందించి త్వరలో ప్రభుత్వ గ్రంథాలయంకు సొంత భవనం నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారని ఆయన అన్నారు. కార్యక్రమంలో బిసి ఐక్యత భవన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఉరిటి గోవిందు, మధు, ఆవులమంద శ్రీనివాసులు, చిన్ని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ జీపు వేలంకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఉన్న ఎఎఎన్ 5484 నెంబర్ కలిగిన 1982 మోడల్ కల ప్రభుత్వ జీబ్ వేలం వేయడానికి ప్రభుత్వం తరపున ఐసిడిఎస్ సిడిపిఒ పచ్చవ లావణ్య దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కావున వేలంలో పాల్గొనడానికి ఆసక్తి కలిగిన వారు తేదీ 21 నుండి తేదీ 30 సాయంత్రం లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హత కలిగిన రూ.300 డి డి. కెనరా బ్యాంక్‌లో సమగ్ర శిశుఅభివృద్ధి సేవాపథక అధికారిణి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఉదయగిరి వారి పేరు మీద తీసుకొని దరఖాస్తు చేయాలన్నారు. దరఖాస్తు చేసుకొను వారు ఆధార్ కార్డు బయోడేటా పూర్తి అడ్రస్ ప్రూఫ్ కలిగి ఉండేలా చూసుకోవాలని కోరారు.

'శ్రీ సాయి' స్కూల్లో రక్షాబంధన్ వేడుకలు

ప్రజాశక్తి-జలదంకి : జలదంకిలోని శ్రీ సాయి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో సోమవారం అయ్యలరెడ్డి ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ విద్యార్థుల దశ నుండే దేశ రక్షణ భావం అలవాటు కావాలని క్రియా రూప కార్యక్రమ రూపంలో విద్యార్థులకు అయ్యల రెడ్డి చూపించారు.



అప్పుల ఊబిలో బొప్పాయి రైతులు

- ప్రతికూల వాతావరణ ప్రభావంతో తగ్గిన దిగుబడి

- పెట్టుబడులు రాక తప్పని కష్టాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పడమటినాయుడుపల్లి, పొంగూరు, మర్రిపాడు, కడనూతల, చుంచులూరు గ్రామాలలో తక్కువ నీటితో పండే బొప్పాయి పంటను రైతులు ఎంచుకున్నారు. మండలంలో సుమారు 500 ఎకరాల్లో ఈ పంటను సాగు చేశారు. నాణ్యమైన మొక్కలు కొనుగోలు దగ్గర నుండి పెట్టుబడుల రూపంలో ఎకరాకు రూ1.50లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. కాపునకు వచ్చే దశలో వర్షాలు లేక అధిక గాలులు వీయడంతో పూత, పిందె రాలిపోయాయి. రైతులు ఖరీదైన మందులు పిచికారి చేశారు. దాని ఫలితంగా ఎకరాకు 30 నుండి 40 టన్నుల దిగుబడి రావాల్సి ఉండగా కేవలం మూడు నుండి నాలుగు టన్నుల దిగుబడి వచ్చింది. దిగుబడి తగ్గి ధరలు క్షీణించాయి.

బొప్పాయి పంట అధికంగా వస్తే ధర ఉండకపోవడం, పంట దిగుబడి తగ్గినప్పుడు ధర ఉండడంతో రైతులు అప్పుల బాధ నుండి కోలుకోలేక పోతున్నారు. గత సంవత్సరం ముందు టన్ను బొప్పాయి కాయలు రూ.45వేలు ధర పలికింది. ఈ ఏడాది అనుకున్నంత ధరలు లేవు. వర్షాల్లేక ప్రతికూల వాతావరణంతో కాసిన కాయలు సైజు పెరగకముందే కిందరాలి పోతున్నాయి. రాలిన బొప్పాయి కాయలను తక్కువ ధరలకు కొనుగోలు చేశారు. దాంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాలేదని రైతులు వాపోతున్నారు.

బొప్పాయి పంట వచ్చిన తర్వాత వ్యాపారులు దళారులు ఒకటి కావడం వల్ల రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. గిట్టుబాటు ధరలు లేక ప్రతేడాది రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. ఈ ఏడాది పంట దిగుబడి తక్కువగా ఉన్న



బొప్పాయి పంట

అనుగుణంగా ధర పెరగాలి కానీ పతనమైంది. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వ్యాపారస్తులు దళారులు కుమ్మక్కై ధరలు తగ్గించడంతో రైతులు నష్టపోతున్నారు. వీరిపై అధికారులు దృష్టి సారించడం లేదని రైతుల ఆరోపణ. తుపానుకు దెబ్బతిన్న ఇప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి పరిహారం అందలేదని వాపోతున్నారు. దానివల్ల చేసేది లేక రైతులు ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బొప్పాయికి గిట్టుబాటు ధర కల్పించాలి. దాంతో మళ్లీ సంవత్సరం వ్యవసాయం చేయాలంటే భయపడుతున్నారు. ప్రభుత్వం ఉద్యాన పంటలకు రుణాలు ఇస్తామని చెబుతున్నా రైతులకు ఎటువంటి ప్రోత్సాహకాలు అందలేదు. కనుక ప్రభుత్వం రైతులకు రుణాలు అందజేసి ఆదుకోవాలని కోరారు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 131 / 2023

Union Bank of India, Erstwhile Corporation Bank, Muthukur Branch, SPSR Nellore District, represented by its **Branch Manager** - Plaintiff

Vs

1. Maru Venkata Ramana Reddy
2. Maru Gopal Reddy - Defendants

Notice to 1st Defendant

Maru Venkata Ramana Reddy,
S/o Late **Venkat Subba Reddy,**
residing at Pantapalem Village, Muthukur Mandal, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే06-09-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 655 / 2019

Indian Bank, Nellore Branch, Trunk Road, Nellore, represented by its **Manager** - Plaintiff

Vs

Kandhukuru Prameela - Defendant

Notice to Defendant

Kandhukuru Prameela,
W/o **Gopal,** resident of Door No.17/736, Maluchuru Street, Nellore.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే03-09-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 302 / 2023

స్టేట్‌బ్యాంక్ అఫ్ ఇండియా, టౌన్ బ్రాంచ్, కందుకూరు వారి తరపున బ్రాంచ్ మేనేజర్, కందుకూరు - వాది

Vs

ఆరికట్ల సురేష్ బాబు - ప్రతివాది

దావాసమను

టు,
ఆరికట్ల సురేష్ బాబు, తండ్రి **వెంకయ్య,** హిందూ, వయస్సు 45 సం॥లు, వ్యవసాయం, అంగిరేకులపాడు గ్రామం, లింగసముద్రం మండలం, ప్రకాశం జిల్లా, ప్రస్తుతం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరున వాది మీపైన దావా పరిహారంనకు డిక్రీ కోరుతూ దాఖలు చేసిన దావా నెం.302/2023 నందు మీ యొక్క దావా సమను నిమిత్తం **తే22-08-2024ది న కు** వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు అనగా **తే22-08-2024ది ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 22-08-2024

కోర్టువారి ఉత్తర్వుల మేరకు
కందుకూరు **యం.మల్లికార్జునరావు**
తేది: 19-08-2024 బి.కాం., బి.యల్.,
వాది తరపు న్యాయవాది